మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శుక్రవారం 25 అక్టోబరు 2024 పేజీలు 8

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- అన్ని వసతులతో ఆర్అండ్ఆర్ కాలనీని నిర్మిస్తాం



# నిర్వాసితులకు అండగా ఉంటాం

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నిర్వాసితులకు రాష్ట్రప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ముంపు గ్రామాల ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండలంలోని ఎర్రగుట్ట, బొల్లారం తండా, వడ్డే గుడిసెలు, అంజన్న గిరి, బోరబండ తండా, దూల్య నాయక్ తండా గ్రామాలు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న గ్రామస్థులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ బాదావత్



సంతోష్ సందర్శించి, గ్రామస్తులతో కలసి ముంపు ప్రాంతాలను పర్యటించి సమస్యలను కలెక్టర్ గుర్తించారు. ముంపుకు గురవుతున్న ఆయా గ్రామాల ప్రజల అవసరాలు, పునరావాసానికి కావలసిన సదుపాయాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం తరపున అన్ని సదుపాయాలు కల్పించి మంచి ఆర్అండ్ఆర్ కాలనీని నిర్మించి, ఆ కాలనీ లో ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆసుపత్రి, విశాలమైన సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, అందుకు మంత్రివర్యులతో పాటు, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిర్వాసితులకు అండగా ఉంటామని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. గ్రామస్తులు తమకు ఇల్లు కట్టుకునేందుకు నివాసస్థల లకుకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ముంపులో కోల్పోయిన భూములకు భూములు ఇచ్చే విధంగా చూడాలని రైతులు, గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 125, 176 సర్వేనెంబర్ రైతులకు తగిన పరిహారం చెల్లించాలని రైతులు కలెక్టర్ ను కోరారు. ఎర్రగట్టు, బొల్లారం లో గ్రామంలో ఫారెస్ట్ అధికారులతో కలిసి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫారెస్ట్ భూమి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 64 కుటుంబాలు నివసిస్తు న్నారని, ఇండ్ల నిర్మాణాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుం టున్నారని, ఈ సందర్భంగా కలెక్టర్కు పలువురు గ్రామస్తులు తెలియజేశారు. బోరబండ తండా గ్రామపం చాయతీ పరిధిలో సర్వేనెంబర్ 125,176 భూముల కు సంబంధించిన రైతులకు పరిహారం ఆర్ అండ్ ఆర్ కాలనీకి షిఫ్టింగ్ కావాలని గ్రామస్తులకు కలెక్టర్ తెలియజేశారు. అంత ముందు తమ గ్రామానికి సందర్శించి వచ్చిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను ఆయా గ్రామాల ప్రజలు పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో యాదగిరి, తహసిల్దార్, వివిధ శాఖల అధికారులు కొల్లాపూర్ మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, ఆయా ముంపు గ్రామాలకు సంబంధించిన ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రతి కార్యకర్త ఐక్యమత్యంతో పని చేయాలి

- మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- దీగ్రస్ నియోజకవర్గ ఇన్చార్జి హెూదాలో అక్కడి రాజకీయ పరిణామాలపై విశ్లేషణ
- మహారాష్ట్రలో బిజీబిజీగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి కార్యకర్త అంకితభావం. ఐక్యమత్యంతో పనిచేసి మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి అక్కడి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. మహారాష్ట్రలోని దీగ్రస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గత రెండు రోజులుగా ఆ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు అక్కడి రాజకీయ పరిణామాలపై నాయకులతో ఎమ్మెల్యే సమాలోచనలు చేస్తూ మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియపై, అక్కటి రాజకీయ పరిస్థితులపై గురువారం తూడి మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం చేశారు దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఆయన గత రెండు రోజులుగా నియోజకవర్గలోనే ఉంటూ ప్రతి కార్యకర్త. నాయకుడిని కలుస్తూ రాజకీయ పరిణామాలపై సమాలోచనలు చేస్తున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు మాణిక్ రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రె శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులతో సమావేశమయ్యారు రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# నాణ్యమైన విద్య బోధన అందించాలి

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి
- జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఆదేశించారు. గురువారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. రెసిడెన్షియల్ స్కూల్ %ు% కాలేజీ (బాలుర) ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, హాస్టల్, మెస్ తదితర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించి, సబ్జెక్టుల వారిగా వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించడంతో పాటు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా, అర్థమయ్యే విధంగా బోధించాలని, తద్వారా వారు సులభంగా అర్థం చేసుకుని మంచి ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ లో ఉండాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యాసామర్థ్యాన్ని వర్శీలిస్తు ఉండాలన్నరు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారం చాలా అవసరమని, అందుకు మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, పాఠశాల ఫలితాలు మెరుగుప ˘రచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**కోస్గి మేజర్ న్యూస్:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి లెవెల్ –1, లెవెల్ –2 స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం జిల్లాలోని మద్దూరు మండలం రెనివట్ల, కోస్గి పట్టణ శివారులోని కడంపల్లి గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. లెవెల్ –1 స్థాయిలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. బఫర్ జోన్ కింద ఉంటే ఆజోన్‌కు 30 మీటర్ల దూరంలో ఉన్న ప్లాట్లను రెగ్యులర్ చేయాలని, బఫర్ జోన్ పరిధిలోనే ఉన్న ప్లాట్లను మాత్రం తిరస్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక లెవెల్ –2 స్థాయిలో ఎంపీఓలు, ఎంపీడీవోలు అన్ని నిబంధనలను అనుసరిస్తూ ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె తెలిపారు. మద్దూరు మండలం రెనివట్ల లో 407, కోస్గి సమీపంలోని కడెంపల్లి శివారులో 57 పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కార%శీ% పై ఆమె సంబంధిత అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీలైనంత తొందరగా ఆయా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్దూర్, కోస్గి తహసిల్దారులు మహేష్ గౌడ్, బక్క శ్రీనివాస్, ఎంపీడీవోలు నరసింహారెడ్డి,శ్రీధర్, ఆర్ఐ జనార్దన్, నీటిపారుదల శాఖ ఏఈ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## చెరువులలోకి ఉచిత చేప పిల్లలు పంపిణి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పలు గ్రామాలకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా మూడు,నాలుగు ఇంచుల సైజుతో 2 లక్షల 16వేల చేప పిల్లలను పంపిణీ జారీ చేశారు , నిత్యం నీరు ఉండే చెరువులను ఎన్నుకొని మండలంలోని ఎనిమిది గ్రామాల గాను మొదటి విడతలో (నాలుగు గ్రామాల చెరువులు) నాగపూర్, తలుపునూర్, కేశంపేట్, జలాశయ చెరువులను ఎంపిక చేసి, చేపపిల్లలను ఆయా గ్రామాల ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో చెరువులలో వదిలిపెట్టాడం జరిగింది. మిగతా గ్రామాలకు రెండో విడతలలో మంజూరయ్యే అవకాశం ఉందని మత్సశాఖ అధికారులు, మత్స్యకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్సశాఖ కార్యలాయా సిబ్బంది వీరేష్, భరత్, రవి, రాజు, మండల మత్స్యకారుల అధ్యక్షుడు కాల కురుమయ్య, తిప్ప కాషన్న, సెక్రటరీ నవీన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురేష్, మాజీ అధ్యక్షులు టప్ప రాజయ్య, పిట్టల బాలయ్య, గోవర్ధన్, బాల పేరు, మాజీ సర్పంచులు వెంకటయ్య, లక్ష్మయ్య సంఘం సభ్యులు పాల్గొని చేప పిల్లలను చెరువులోకి వదిలారు.

## రేషన్ షాప్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలోని కొత్త కాలనీకి రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరుతూ గ్రామసులు గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని కొత్త కాలనీలో రేషన్ షాపు లేక లబ్ధిదారులు దూర ప్రాంతానికి వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తుందని వెంటనే కొత్తకాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేసే దిశన కృషి చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. అదే విధంగా కొత్త డ్వాక్రా భవనము మంజూరు చేయాలని కోరారు. రేషన్ షాప్. డాక్ డ్వాక్రా మహిళ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ వెంకటేష్. మధు. సాయిలు. లక్ష్మయ్య. యాదమ్మ, లక్ష్మమ్మ మాజీ సర్పంచ్ ఈరమ్మ, కిష్టమ్మ, లక్ష్మమ్మ. పార్వతమ్మ. వెంకటమ్మ. కృష్ణమ్మ. శేఖర్. లచ్చినారి.పారేష్ . మల్లేష్, నవీన్. శ్రీశైలం, చింటు. విజయ్. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాలి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఈ వర్షాకాలం రైతు భరోసా ఇవ్వటం లేదంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంపై బి ఆర్ ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పర్దిపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నేతలు రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తే 20 మంది బిఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంపై గురువారం మండల బిఆర్ఎస్ నేతలు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ధర్నా చేపట్టారు .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కోట రాము, జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాటం చేస్తే కాంగ్రెస్ అరెస్టు చేయించడం సిగ్గుచేటని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం కింద 15 వేలు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని వారి డిమాండ్ చేశారు .అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని వారు విమర్శించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలతో ప్రజలు మోసం చేయడమేనని వారు తెలిపారు.రైతన్నల సంక్షేమం కోసం బి ఆర్ ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.అంతకుముందు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బిఆర్ఎస్ నేతలు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కూడలిలో బైఠాయించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వట్టెం రాము, అజయ్ కుమార్ రెడ్డి ,ఆయా గ్రామాల సర్పంచులు సతీష్ ,రఘు వర్ధన్ గౌడ్, రాఘువేందర్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### - టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** అమలు కాని హామీలతో రైతులను నట్టేట ముంచిందని వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్ అన్నారు గురువారం మండల కేంద్రము లో నీ బి ఆర్ఎస్ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సు సన్నగా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని దీంతో ప్రజలు నిరుత్సాహంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలకే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని వివరించారు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రజల తరఫున వనపర్తి లో పోరాటానికి రైతాంగ ప్రజా నిరసన సదస్సు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు మండల కమిటీ ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతులను ప్రజలను సన్నద్ధం చేసి రైతాంగ ప్రజా నిరసన సదస్సు సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కురుమూర్తి యాదవ్ తిరుపతయ్య యాదవ్ చంద్రశేఖర్ మతిన్ శ్రీనివాసులుమన్యం నాయక్ వడ్డే గోపాల్, హరియానాయక్ వడ్డేమాన్ రవి నాగరాజు కాశీనాథ్ జహంగీర్ బాల్ రెడ్డి వెంకటేశ్వరరావు, గిరి,ఆర్ వెంకటయ్య తదితరులున్నారు.

## మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

### - విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎస్ఐ తిరుపాజీ





**బాలానగర్ మేజర్‌న్యూస్ :** పోలీసు అమరవీరుల వారోత్సవాలల్లో భాగంగా నేటి కాలంలో మొబైల్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని బాలానగర్ ఎస్ఐ తిరుపాజీ తెలిపారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని ఏకలవ్య ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, టీ జి రెసిడెన్షల్, గవర్నమెంట్ హై స్కూల్, మోతిఘనపూర్, ఉడిత్యాల, పెద్దరేవల్లి, నేరళ్లపల్లి, బాలానగర్ పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జక్కనపల్లి గ్రామానికి త్వరలో బీటీ రోడ్డు

### - బిటి రోడ్డు వేయుటకు అధికారులు సర్వే - 2.90 కోట్ల నిధులు మంజూరు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంనుండి జక్కన్న పల్లె గ్రామానికి త్వరలో బీటి రోడ్ వేయుటకు గురువారం సంబందిత అధికారుల భృదం సర్వే పనులు చేపట్టారు. ఈ సందర్బంగా పీఆర్ ఈఇ. నర్వ మండల ప్రత్యేక అధికారి హర్యానాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఈ రోడ్ కు రాష్ట్ర ప్రభుత్వం నిదులు సీఆర్ఆర్ 2024, 25 సవత్సరం నిధుల నుండి 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మానానికి 2.90 కోట్ల నిదులు మంజూరు అయ్యాయి అన్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ కూడ పూర్తి అవుతుందన్నారు.అదే విదంగ ఇటీ వల కురిసిన బారి వరాల కారణంగా దెబ్బతిన్న జక్కన్నపల్లి.లక్కర్ దొడ్డి. కొత్తపల్లి రోడ్ల మరమత్తులకు పీడీఆర్ నిదుల క్రింద రోడ్ డ్యాంల నిర్మనానికి ఒక్కో పనికి 5 లక్షల చొప్పున మరో 15 లక్షల నిధులు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ హీర్యా నాయక్.డీఇ కల్యాన్ రెడ్డి.ఏఈ ప్రవీన్.ఎంపిడీఓ శ్రీనివాసులు. మండల కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్.జిల్లా నాయకులు కృష్ణారెడ్డి.నర్వ.జక్కన్న పల్లె గ్రామాల మాజి సర్పంచ్ కోట్ల నాగిరెడ్డి ఆంజనేయులు పెద్దనాగి రెడ్డి. సంజీవరెడ్డి.సత్యన్న చారి.ఆయా గ్రామాల రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలి




**కోస్గి మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అధ్యక్షుడు ఎదురింటి నర్సిములు డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్మిక సంఘము ఆధ్వర్యంలో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ధర్నా కార్యక్రమం అనంతరం ఎంపీడీవో శ్రీధర్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, అదే విధంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్. కోస్గి మండలంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 80 మంది కార్మికులు పనిచేస్తున్నారని గుర్తుచేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించి, జీతాలను వెంటనే చెల్లించకుంటే ఆందోళన చేస్తామని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరరీ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నిటిని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు గా నియమించాలని డిమాండ్ చేశారు.విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించి,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బాలయ్య, వెంకటయ్య, హనుమంతు, మొగులప్ప, లక్ష్మి, మల్లేష్, రుక్మప్ప, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులోని అభివృద్ధి పనుల పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన 20 లక్షల నిధులతో సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువ పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ చందన, శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను నాణ్యతగా త్వరితగతిన చేపట్టాలని గుత్తేదారునికి సూచించారు, వారి వెంట నాయకులు శాన్వాజ్ ఖాన్, వర్కల భాస్కర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, రాం పర్వతాలు, జమ్ముల శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువా భోకే లతో సత్కరించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల రాములు, శానవాజ్ ఖాన్, గోరటి శ్రీను, వర్కల భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్, బొమ్మ ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్, రామకృష్ణ, రమ కాంత్ రెడ్డి, నాని యాదవ్, కరణ్, ఆరిప్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నక్కగండి భూ నిర్వశితులకు నష్టపరిహారం చెల్లించాలి



**అచంపేట మేజర్ న్యూస్ :** డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్ నక్కలగండి ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న మర్లపాడు తండా, కేశ్యాతండా ప్రజలు తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ నష్టపరిహారం వర్తింపజేయాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పై విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంత్రి కి విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో మర్లపాడు తండా కేశ్య తండా ప్రజలు, రైతులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ సర్పంచ్ భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి : ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం మరికల్ మండల తహసీల్దార్ జమిల్‌కు మండల కేంద్రంలోని అక్రమ కట్టడాలను తొలగించాలని, అందులో రాయిచూరు వెళ్లే మార్గంలో పాండయ్య శెట్టి ఇంటిముందు మూడు బాటలో రహదారిని కబ్జా చేసుకుని, మూడంతస్తుల భవనాన్ని ఆక్రమించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కబ్జా విషయంపై సర్వే చేసి, దానికి హద్దులను గుర్తించగలరని తెలిపారు. గతంలో ఈ రహదారికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతోపాటు మట్టిరోడ్లు వేయడం జరిగిందని అన్నారు. ఇట్టి రహదారి గుండా పాండయ్య శెట్టి రైస్ మిల్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు రహదారి కలదని తెలిపారు. కావున కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోని, నిర్మాణం చేసిన వాటిని తొలగించి, రహదారి రాకపోకలకు ప్రజలకు సౌకర్యం కల్పించాలి అని మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ పిసి నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, అసెంబ్లీ నాయకులు సంధ్య కృష్ణ పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూలు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, నీటిపారుదల, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ ప్రాంతాల పరిధిలో44054 దరఖాస్తులు వచ్చాయని, జిల్లావ్యాప్తంగా గ్రామీణి ప్రాంతాలలో 23,255 దరఖాస్తులు వచ్చాయి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 67,309 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల, వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల పై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ 4 దశలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధ్రువీకరించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే ధృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొదటి దశలో ధ్రువీకరణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద భూముల క్రమబద్ధీకరణకు జనరేట్ ఐన ఫీజు వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేసి త్వరగా చెల్లించేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి మండలం పరిధిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను అధికారులు నిర్దేశిత సమయంలోగా ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిపిఓ రామ్మోహన్రావు, నీటిపారుదల శాఖ ఈఈ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు ,ఎం.పి.ఓ.లు, మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండలాల్లో పర్యటించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ, మండలంలోని పాత తండా, మందిపల్లి గ్రామము పర్యటించి బీజేపీ ప్రాథమిక సభ్యత్వం నారాయణపేట జిల్లా కన్వీనర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి చేపించారు. తదనంతరం ధన్వాడ మండలకేంద్రంలోని మండల సభ్యత్వ కన్వీనర్ సుంకు ఉమేష్ ఇంటి ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల పైన, హామీలపైనా దృష్టి పెట్టకుండా నిరంకుశ పాలన చేస్తోందని,పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, పత్తి రైతుల గోస పట్టించుకోకుండా, ముందుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో గట్టి గుణపాఠం చెబుతారని,కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న అన్ని కేంద్రాలలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ ఫోటో వుండే విదంగా చూసుకోవాలని ఆయా సంబంధిత అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో ధన్వాడ మండల సబ్యత్వ కన్వీనర్ శ్రీ సుంకు ఉమేష్ , బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె. మల్లయ్య ,భూత్ అధ్యక్షుడు గోపి , యస్ సి మోర్చా నాయకుడు చింతన్ నర్సిములు ములింటి బాలచందర్ ముదిరాజ్, నారాయణపేట మండల కో కన్వీనర్ భీంసేన్ రావు ,లోక్య నాయక్ ,నాగిరెడ్డి ,వెంకట్ రెడ్డి ,రమేష్,రాము, నారాయణ, రాఘవేందర్, దామోదర్ రెడ్డి, రాందాస్ నాయక్, విజయ్ చౌవాన్ తది తరులు పాల్గొన్నారు.

## మూతపడిన పాఠశాలను పునః ప్రారంభిద్దాం : క్లస్టర్ ప్రధానో పాధ్యాయులు చంద్రకళ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండలంలోని జక్లర్ కాంప్లెక్స్ పరిధిలో చాలాకాలంగా మూతపడి ఉన్న యర్నాగన్ పల్లి ప్రాథమిక పాఠశాల ను పునః ప్రారంభం చేయడానికి మండల విద్యాధికారి అనిల్ గౌడ్ సూచన మేరకు జక్లేర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ క్లస్టర్ సీఆర్పి పరిమళ, కాట్రేవుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, మంతన్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరితో కలిసి యార్నాగన్ పల్లి గ్రామానికి వెళ్ళి గ్రామ పెద్దలతో పాఠశాలను పునః ప్రారంభించడానికి చర్చించడం జరిగింది.ప్రభుత్వం ద్వారా పాఠశాలకు, విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి కాట్రేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,వివరించడం జరిగింది.గ్రామంలో మొత్తం 16 గురు విద్యార్థులు ఇతర పాఠశాలకు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది.గ్రామంలో పాఠశాలను ప్రారంభిస్తే విద్యార్థులను పాఠశాలకు పంపించడానికి తల్లిదండ్రులు సుముఖతను వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం క్లస్టర్ పరిధిలోని కాట్రేవ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న సమ్మెటీవ్ పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మధుసూదన్ గౌడ్, నరసింహ, రాజు, వెంకటప్ప ఉపాధ్యాయులు శివకుమార్ రమేష్, రామేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, రాజేష్, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# అన్య మతస్తులు వేలంపాటలో పాల్గొనకూడదు

### - జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గొంగళ్ళ ఈశ్వర్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠితమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశగా పిలవబడే బాల భీమేశ్వర స్వామి ఆలయాలలో నిర్వహించే పూజా సామాగ్రి వేలంపాటలలో అన్య మతస్తులను పాల్గొనకూడదని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గొంగళ్ళ ఈశ్వర్ అన్నారు. గురువారం రోజు బిజెపి కార్యకర్తలతో ఆయన కలిసి ఆలయ ఈవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మయ్య చారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే వేలం పాటలు ఆలయ అధికారులు ఆలయాలకు వచ్చే భక్తులకు సరియైన ధరలతో పూజ సామాగ్రి అందే విధంగా వేలంపాటను నిర్వహించాలన్నారు. పూజ సామాగ్రి వేలంపాటను దక్కించుకున్న వారు ప్రజలకు సరియైన ధరలకు ఇచ్చేటట్లు ఆ ప్రాంతంలో వస్తువుల ధరల పట్టికను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాలలో వేలం పాట దక్కించుకున్న కాంట్రాక్టర్లు అన్య మతస్తులను పనులలో చేసుకోకూడదని వీటి పర్యవేక్షణ ఆలయ అధికారులకు ఉంటుందని గతంలో అన్య మతస్తులను ఇక్కడ పనిచేసే విధంగా కాంట్రాక్టర్లు నియమించారని ఆలయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పవిత్రమైన హిందూ దేవాలయంలో అన్య మతస్తులు పనిచేయడం ఆలయ అధికారులకు తెలిసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన మోసమని అన్నారు. వేలం పాట వేసే టెండర్లలో అధికారులు అన్య మతస్థులు పాల్గొనకుండా చూడాలన్నారు. దేవాదాయ శాఖ నిర్ణయించిన ధరలకు మాత్రమే టెండర్లు వేసిన ప్రతి వస్తువు ధరలను తూచా తప్పకుండా ఆ ప్రాంతంలో తరల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి ఆలయాలకు వచ్చే భక్తులకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి కార్యకర్తలతో పెద్ద ఎత్తున ధర్నాకు పూనుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో వేలంపాట కాంట్రాక్టర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎలాంటి ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేయకుండా ప్రజలు భక్తులు విసుకు చెందే విధంగా అధికారులు ఇబ్బంది కలిగించారని ప్రస్తుతం ఈసారి వేస్తున్న వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్లకు ఆ ప్రాంతంలో పట్టిక బోర్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలంపూర్ టౌన్ బిజెపి అధ్యక్షుడు నాగమద్దిలేటి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు మధురవాణి ,మద్దిలేటి ,వినీత్ ,రాజశేఖర్ ,తదితరులున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 అక్టోబరు 2024

## పోలీసులు అంకిత భావంతో పనిచేయాలి : డిఐజిఎల్ఎస్ చౌహాన్



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్** : పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావం తో పని చేయాలి: జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ ఈ సందర్భంగా మట్లాడు తూ పోలీసులు ప్రజలతో మమేకమై పోలీస్ సిబ్బం ది అంకితభావంతో పనిచేయాలని, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, ప్రతికేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేసి బాధితులకు న్యాయం అందించా లని పోలీస్‌స్టేషనుకు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం అందించాలని, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని డిఐజి. ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్ తెలి పారు కార్యక్రమంలోఎస్పీయోగేష్‌గౌతమ్ డీఎస్పీ సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజ ర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్స వాలను పురస్కరిం చుకొని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశానుసారం జిల్లా పరిధిలోని కాలేజీ, స్కూల్ లలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూపోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా దేశ సేవ కోసం, ప్రజల రక్షణ కోసం ఉగ్రవాదులు, నక్సలైట్ల కాల్పులలో వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను నిరంతరం గుర్తుం చుకుంటూ విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుం దని వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాసరచన పోటీలు బాగా రాసి రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందాలని ఆకాంక్షించారు జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యక్షంగా మరియు ఆన్లైన్ టెస్ట్ ను క్రింది అంశాల పై నిర్వహించడం జరిగిందన్నారు.

## రేపు గుండె జబ్బులకు వైద్య శిబిరం

### - జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** చిన్నారి బాలబాలికలకు 0-16 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీర్లగుట్ట టీచర్స్ కాలనీలో చిన్న పిల్లల గుండె సంబంధించిన వ్యాధులకు సంబంధించి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు. చిన్నారి బాలబాలికలకు గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించబడతాయని, అలాగే అవసరమైతే వారికి 2%ఐ జుజనూ% పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి

### మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధనో పకరణాల సహకారంతో బోధించినప్పుడు విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం సూరాపూర్, మగ్దూంపూర్, కొత్తకుంటపల్లి, అవుసలికుంట గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగైన రీతిలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మేను ప్రకారం పౌష్టికాహారం సక్రమంగా అందే విధంగా చూడాలని తగు సూచనలను చేస్తూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ అందరి బాధ్యత : తాసిల్దార్ సరస్వతి. ఎంపీడీవో సద్గుణ

### - మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీలు వేయాలని బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని గ్రామాల్లో కమిటీల ద్వారా బాల్య వివాహాల సమాచారాన్ని ఉన్నత అధికారులకు తెలియపరచాలని తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో సద్గుణ తెలిపారు.. గురువారం పెద్దమందడి తాసిల్దార్ కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ కలెక్టర్ ఆదేశాలు మేరకు పెద్దమందడి మండల నందు మండల బాలల పరిరక్షణ కమిటీలు సభ్యులను ఎన్నుకొనుటకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ అధికారి సరస్వతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ బాధ్యత మండలం పరిధిలోని బాలల పరిరక్షణకు కమిటీ పని చేస్తుంది గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ప్రణాళికలు తయారు చేసుకోవడంలో సమస్యలపై అవగాహన పెంచడంలో సమస్యల పరిష్కారంలో మండల కమిటీ అవసరమైన శిక్షణను తోడ్పాటును అందిస్తుంది అని తెలియజేశారు అలాగే గ్రామంలో 18 సంవత్సరాల వయసులోపు అమ్మాయిలకు,21 సంవత్సరాల వయసులోపు అబ్బాయిలకు వివాహం జరిపిస్తే అది బాల్యవివాహంగా పరిగణించబడుతుంది కావున అట్టి బాల్య వివాహం జరుగుతుందని సమాచారం తెలిసినప్పుడు అట్టి సమాచారాన్ని పై అధికారులకు తెలియజేసి అట్టి బాల్యవివాహాన్ని నిలుపుదలకు కృషి చేయాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ మాట్లాడుతూ గ్రామ బాలల పరిరక్షణ కమిటీ వల్ల సాధ్యం కానీ అంశాలను మండల బాలల పరిరక్షణ కమిటీ పరిష్కరించాల్సి ఉంటుంది గ్రామ బాలల పరిరక్షణ కమిటీల పనితీరును పరిశీలిస్తూ వాటికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది గ్రామస్థాయిలో ముందుగా అంగన్వాడీ వర్కర్లకు తెలిసిన సమాచారాన్ని ఆ ఊరి పంచాయతీ సెక్రెటరీలకు మరియు పై అధికారులకు తెలియజేస్తూ బాల్య వివాహం జరగకుండా ఉండేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా %వీూ% పుష్ప మండల ఎస్సై యుగంధర్ రెడ్డి ఎంఈఓ విష్ణు మెడికల్ ఆఫీసర్ వీణ ఐసిపిఎస్ కౌన్సిలర్ స్వరూప సిహెచ్ఎల్ కేస్వర్కర్ బాలరాజు %ూఆ% హెచ్ఎం మరియు కేజీబీవీ %ూా% తదితరులు పాల్గొనడం జరిగింది.

## పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి ఎం సక్రియ నాయక్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పారుచర్ల క్లస్టర్ పరిధిలోని గ్రామాలైన పారుచర్ల మన్నాపురం మరియు గుర్రంపల్లి గ్రామాలను సందర్శించి వానకలం సీజన్లో సాగు అయిన వివిధ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అట్టి వివరాలను పంటల నమోదు కొరకు ప్రవేశపెట్టిన యాప్ లో ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది అనంతరం మన్నాపురం గ్రామం గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర వచ్చిన రైతులకు వరి పంటలో మద్దతు ధర మరియు సన్న రకాలు సాగు చేసిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయలు వర్తించే చెందుకు విధి విధానాల గురించి రైతులకు తగు సూచనలు చేయడం జరిగింది కావున రైతులందరూ కూడా ప్రభుత్వం కేటాయించిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని పోయి బోనస్ పొందగలరని ఇందుమూలంగా తెలియజేయునది ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఏఈఓ ఆంజనేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గద్వాల జిల్లాలో శనివారంరోజున జిల్లాస్థాయి రైతు సదస్సు ను వ్యవసాయ మార్కెట్ నిర్వహించడం జరుగుతుంది కావున జిల్లాలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రైతు సదస్సును విజయవంతం చేయవలసిందిగా తెలియజేయుచున్నాను.

## చట్టాలను అతిక్రమిస్తే అనర్థాలు తప్పవు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్ లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం ని కార్యనిర్వాహకురాలు ఎం కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

### - టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా మహాసభలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన జర్నలిస్టులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమం కి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యు జే ) (ఐ జే యు) నారాయణపేట జిల్లా మహాసభలకు రావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని జర్నలిస్టు ఆహ్వానించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలుసుకొని ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈనెల 27న నారాయణపేటలో టి యు డబ్ల్యు మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు రావలసిందిగా ఆహ్వానించగా ఎమ్మెల్యే తప్పకుండా సమావేశానికి వస్తానని చెప్పడంతో పాటు జిల్లాకు చెందిన మంత్రి ఎమ్మెల్యేలను కూడా తీసుకువస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు .జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో తనవంతు చర్చించి జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మహాసభలను ఘనంగా జరుపుకొని జర్నలిస్టుల ఐక్యతను చాటాలని సందర్భంగా ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని ఇటీవలే హైదరాబాద్ జర్నలిస్టులకు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ హెల్త్ కార్డులు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు .ఎమ్మెల్యేను కలిసి మహాసభలకు ఆహ్వానించిన వారిలో టియూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి ,జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, వాకిటి అంజయ్య, రఘు గణప, నక్క శ్రీనివాస్, సురేష్ ,శివశంకర్, రాము,రవి కుమార్, శ్రీనివాస్ రావు ,సురేష్ గౌడ్ ,కార్తీక్, హరికృష్ణ, తిరుపతి ఆంజనేయులు, రామకోటి, గోపాల్ ,రాఘవేందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు ఎన్నికైన ఆదర్శ డిగ్రికళాశాల విద్యార్థులు




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నవంబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూర్లో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే పాలమూరు విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ పురుషుల జట్టుకు ఆదర్శ్ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరం బి బి ఏ విద్యార్థులు అబ్దుల్ రాఫే, రియాన్ మొహమ్మద్ షేక్ లు ఎంపికైనట్లు ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల అవగాహనలో నిర్వహించిన ఫోటో కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మహబూబ్నగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి బి.రాములు కోశాధికారి అరుణ్ కుమార్ రెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయం బాస్కెట్ బాల్ జట్టుకుఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఎంపికైన సందర్భంగా అభినందించారు మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులు కళాశాల కు గుర్తింపు సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆదర్శ డిగ్రీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇలియాస్, ఆదర్శ్ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్ రెడ్డి అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణ కేంద్ర వేదిక పై పిలుపునిచ్చిన మాల మహానాడు నాయకులు ఈ నెల 27వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాల మహానాడు నాయకులు, పిలుపునిచ్చారు.అలంపూర్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మాలలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్ ను ఐజ పట్టణ కేంద్రంలో అంబేద్కర్చౌక్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రంగముని మాజీ ఎంపిటిసి మునిస్వామి, శేఖర్ రాము, మల్లికార్జున్, గునల్ నరసింహులు,మాల వీరేష్ , శ్రీకాంత్,తాయప్ప ,వెంకటాన్న, ప్రవీణ్,, లింగన్న, పరశురాముడు,మునిస్వామి, రవి,సాయి,గణేషు, కిషోర్, పాల్గొన్నారు.

# వర్క్ షాప్ బ్రోచర్ విడుదల చేసిన పియు వీసి



**మహబూబ్నగర్ పియు మేజర్న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అంశంపై పియులో ఈనెల 29న వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు పియు ఉపగలపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్కు ప్రొఫెసర్ బిసి ప్రసన్నకుమార్ దవనగిరి విశ్వవిద్యాలయం, శివ గంగోత్రి కర్ణాటక మరియు ప్రొఫెసర్ ఎన్ కిషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు రిసోర్స్ పర్సన్స్ ప్రధాన భక్తులుగా హాజరవుతారని కన్వీనర్ డాక్టర్ జి రవీందర్ రెడ్డి ,డాక్టర్ మధుసూదన్ రెడ్డి రిజిస్టర్ లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, బి నాగరాజు, జి సురేష్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ బాలికల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఐటిఐ బాలికల కళాశాలలో వివిధ కోర్సులను అభ్యసించేందుకు,10వ,తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీటెక్లు పూర్తిచేసిన,బాలికల నుంచి ఈనెల 15 నుంచి 30వ తేదీ ఉదయం11గంటల వరకు దరఖాస్తులను, స్వీకరిస్తున్నారు, ఈ అవకాశాన్ని, నవాబుపేట్ మండలంలోని అన్ని గ్రామాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని నవాబుపేట్ ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

# ఈ నిర్లక్ష్యం... ప్రమాదానికి ముప్పు...

- ఎస్.ఎస్ .పి. మోటార్లకు పొంచి ఉన్న ప్రమాదం
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో వాగులోకి చెత్తచెదారం
- లబోదిబో మంటున్న ఇరిగేషన్ అధికారులు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని మునిసిపల్ అధికారులు
- కలెక్టర్ చొరవచూపాలంటున్న ప్రజలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రతిష్టాత్మకంగా ఎక్కడ అపరిశుభ్రంగా ఉండకుండా శుభ్రత పాటించి రోడ్లపై వాగులలో గుంతలలో వివిధ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయకుండా ప్రతి మున్సిపాలిటీకి లక్షలు కోట్లలో నిధులు మంజూరు చేసి ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ప్రతి వీధులలో రోడ్లలో వివిధ ప్రదేశాలలో శుభ్రంగా ఉండేటట్లు అధికారులకు జారీ చేసిన ఒకవైపు అధికారులు ఏమాత్రం వాటిపై శ్రద్ధ చూపకుండా మున్సిపాలిటీలోని నెలకొన్న చెత్తాచెదారంను తూతూ మంత్రంగా తీసివేస్తూ ప్రభుత్వం నుండి వస్తున్న నిధులను వృధాగా ఖర్చు చేస్తూ ఉన్నారని అధికారులపై మరియు రాష్ట్ర ప్రభుత్వంపై ఒకవైపు పెద్ద ఎత్తున ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి వీధికి చెత్తాచెదారంను తీసుకువెళ్లే వాహనా లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన అట్టి మున్సి పాలిటీకి కావాల్సిన సిబ్బందిని నియ మించి వారికి వేల రూపాయల జీతాలను ఇస్తున్న ఎలాంటి పట్టింపులు అధికారులు పట్టించుకో కుండా మున్సిపాలి టీలో చెత్తాచెదారం పడితే మాకేంటి అనే ధోరణిలో అధికారులు తమ విధులను నిర్వర్తిస్తూ నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. ప్రతిరోజు అధికారు లు రోడ్లపై గుంతలలో వాగులలో చెత్తాచెదారం ఉండకుండా చూడాల్సిన మున్సిపల్ అధికారులు అలాంటి పట్టింపులు ఏమాత్రం పట్టించుకోకుండా తూతూ మంత్రంగా విధులకు వస్తు ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రతిరోజు కాలకృత్యాలు చేసుకుంటున్నా ప్రజల గృహాల నుండి ఎస్ఎస్పి మోటార్ వాగులోకి విపరీతమైన నీరు రావడంతో ప్రతిరోజు అట్టి మోటాల ద్వారా ఇరిగేషన్ అధికారులు తుంగభద్ర నదిలోకి పంపింగ్ చేయడం జరుగుతుంది. కానీ ఈ చెత్త చెదారం ద్వారా ఆ ప్రాంతమంతా నిండిపోవడంతో డ్రైనేజీ నీటిని ఇరిగేషన్ అధికారులు మోటార్ల ద్వారా పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఒకవైపు మున్సిపల్ అధికారులు మాత్రం మా సిబ్బందితో మున్సిపాలిటీలో నెలకొన్న చెత్తాచెదారంను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామని చెప్పుకొస్తున్నారు కానీ పూర్తిస్థాయిలో తొలగించిన చెత్తాచెదారం ఎక్కడి నుండి వస్తుందని ఇంత పెద్ద ఎత్తున ఎస్ఎస్పి మోటార్ల దగ్గర ఉన్న వాగులో నిండుక పోవడంతో ఒకవైపు ఇరిగేషన్ అధికారులు నీటిని పంపింగ్ చేయడం మానుకోవాల్సి వస్తుందని ఇరిగేషన్ అధికారులు చెప్పుకొస్తున్నారు.





***అలంపూర్ మున్సిపాలిటీ చెత్త చెదారంపై ఓసారి పరిశీలిద్దాం...***

చెత్తాచెదారం ఎక్కడి నుండి వస్తుంది? : అలంపూర్ మున్సిపాలిటీలో ప్రతిరోజు ఉదయం మున్సిపల్ సిబ్బంది రోడ్లపై ఉన్న చెట్టచగారమును మరియు డ్రైనేజీలో నెలకొన్న డ్రైనేజీను తొలగిస్తున్నామని ఉదయాన్నే అధికారులు సిబ్బంది ఫోటోలు తీసి పై అధికారులకు పంపిస్తున్నారు చెత్త చెదారం రోడ్లపై తొలగిస్తే డ్రైనేజీలలో నెలకొన్న మురుగు డ్రైనేజీ తీసివేస్తే మళ్లీ చెత్తచెదారం ఎక్కడినుండి వస్తుందని మున్సిపల్ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీలో చెత్తచెదారం డ్రైనేజీలలో వాగులలో రోడ్లపై వేయకుండా ప్రతిరోజు సంబంధిత సెక్షన్ అధికారి పర్యవేక్షించి చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది కానీ అట్టి అధికారి నిర్లక్ష్యమా అంటూ డ్రైనేజీలలో రోడ్లపై వాగులలో చెత్తచెదారం నిండుకుపోయి ప్రజల ఆరోగ్యాలకు మరియు ప్రజలకు రోగాలు వచ్చే పరిస్థితి నెలకొంది. ఇంత పెద్ద ఎత్తున చెత్త చెదారం నిండుకపోవడంతో అధికారులు ఏమాత్రం తమ విధులను నిర్వర్తిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

***మోటార్లకు పెను ప్రమాదం :*** అలంపూర్ లో ఉన్న ప్రజల కాలకృత్యాలతో నిండుకపోతున్న ఎస్.ఎస్ .పి .వాగులోకి డ్రైనేజీతో నిండుక పోవడమే కాకుండా చెత్తాచెదారం అక్కడికి చేరుకోవడంతో నూతనంగా నిర్మించిన ఎస్ ఎస్ పి మోటర్లతో సంబంధిత ఇరిగేషన్ అధికారులు తుంగభద్ర నదిలోకి నీటిని పంపిణీ చేయాలంటే మోటార్లకు ఇబ్బందిగా ఉండి చెడిపోయే పరిస్థితి నెలకొందని ఒకవైపు ఎడ్యుకేషన్ అధికారులు చెప్పుకొస్తున్నారు. మున్సిపాలిటీ నుండి చెత్తాచెదారం పెద్ద ఎత్తున ఎస్ఎస్పి వాగులోకి వస్తుందని సంబంధిత మున్సిపల్ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు ఒక చెవిన విని మరో చెవునా వదిలేస్తున్నారని ఇరిగేషన్ అధికారులు చెప్పుకొస్తున్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న చెత్తచెదారంను తొలగించి మున్సిపాలిటీ శుభ్రంగా ఉంచుతున్నామని ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణలో రోడ్లన్నీ శుభ్రంగా ఉంచడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు చెప్పడంతో ప్రజలు మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు. మున్సిపాలిటీలో ఎక్కడైనా డ్రైనేజీ లీక్ అవుతున్న విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఇలాంటి చర్యలు తీసుకోకుండా ఆ సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణిలో విధులు నిర్వహిస్తున్నారని వారిపై ప్రజలు మండి పడు తున్నారు. 2009 అక్టోబర్ రెండో తేదీన అలంపూర్కు పెద్ద ఎత్తున వరద రావడంతో ఈ ప్రాంతమంతా చెత్త చెదారంతో నిండుకపోవడంతో సంబంధిత అప్పటి జిల్లా కలెక్టర్ అప్పటి ప్రభుత్వం వెంటనే అలంపూర్ పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఆలంపూర్లో నెలకొన్న నీటిని చెత్తచెదారం ను బయ టకు పంపించే విధంగా కృషి చేయ డం జరిగింది 2009లో వచ్చిన వరదల వల్ల ఎస్ ఎస్ పి మోటార్ల సహాయంతో అలంపూర్ లో స్తంభించిపోయిన నీటిని తుంగభద్రా నదిలోకి పంపిణీ చేయడం ఇరిగేషన్ అధికారుల కృషి ఆమోగమని అని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం ఎస్ ఎస్ పి మోటార్ల వాగులోకి నెలకొన్న చెత్తాచెదారం మాత్రం రాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రను వీడి సంబంధిత ఎస్ఎస్ పి వాగులోకి చెత్తాచెదారం వెళ్లకుండా మున్సిపల్ అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

***పాలకమండలి ఏమైంది? :*** ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు పాలకమండలి కౌన్సిలర్లు ఆయా వార్డులలో గెలుపొందిన వారు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న పాలకమండలి ఉందా లేదా అనే ధోరణిలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతివాడు కౌన్సిలర్ కు ఉండాలని 2009 అక్టోబర్ రెండవ తేదీన అలంపూర్ కు వచ్చిన వరదలు ప్రస్తుత పాలకమండలి కౌన్సిలర్లు కళ్ళారా చూడడం జరిగిందని మునిసిపాలిటీలోని ఉన్న పది వార్డులలో పదిమంది కౌన్సిలర్లు కూడా చాలా నష్టపోయారని కానీ కళ్ళముందే చూసిన వరదలను కౌన్సిలర్లు పాలకమండలి సభ్యులు ప్రస్తుతం ఎస్ఎస్పి మోటార్లదగ్గర నెలకొన్న డ్రైనేజీలో చెత్తచెదారం నిండుకపోవడంతో అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన మోటర్ల ద్వారా తుంగభద్రా నదిలోకి నీటిని తోడివేయడానికి చాలా ఇబ్బందిగా కలుగుతుందని సంబంధిత పాలకమండలి సభ్యులు ఎందుకు ఆలోచిస్తాలేరని ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పరిశీలించి చెత్తచెదారం ఆ ప్రదేశానికి రాకుండా చూడాల్సిన బాధ్యత పాలకమండలి పై ఉన్న ఎందుకు సమస్యను పరిష్కరించడం లేదని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. ప్రతిరోజు కేవలం రోడ్ల పైన డ్రైనేజీలలో చెత్తచెదారం తొలగిస్తున్నారని పాలకమండలి సభ్యులు అనుకుంటున్నారే తప్ప వాగులలో వంకలలో నిండుకపోయినా చెత్తచెదారంపై ఆయా వార్డులలో ఎందుకు దృష్టి సారించడం లేదని పాలకమండలి కౌన్సిలర్ల పై ప్రజలు మండిపడడం జరుగుతుంది. ఇకనైనా పాలకమండలి కౌన్సిలర్లు ప్రతి వార్డులలో పరిశీలించి ఎస్ఎస్పి మోటాల దగ్గర నిండుకపోయినా చెత్త చెదారం ను వెంటనే తొలగించే విధంగా మున్సిపాలిటీ నుండి తీయించి వేయాలని మరోసారి వరదలను చూయించవద్దని పాలకమండలి కౌన్సిలర్లను ప్రజలు కోరుతున్నారు.

**వెంటనే చర్యలు తీసుకుంటాం...**

ప్రతిరోజు మున్సిపాలిటీలో మా సిబ్బందితో చెత్తాచెదారం తొలగిస్తున్నాం ఎవరైనా గృహాల నుండి వాగులలో వంకలలో డ్రైనేజీలలో చెత్త వేసిన అట్టి వారిపై నిఘబెట్టి చర్యలు తీసుకుంటాం. ఎస్ ఎస్ పి వాగులో నెలకొన్న డ్రైనేజీలో చెత్తచెదారంను పరిశీలించి తీయించే విధంగా సిబ్బందికి ఆదేశాలు ఇస్తా. ఎవరైనా విధులలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవు.

**– కమిషనర్ సరస్వతి**

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ నియామకం



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఈ నారాయణ గౌడ్ ను నియమిస్తూ గురువారము ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా అన్నారు అంతేకాకుండా స్థానిక నాయకుల సహకారం కూడా అవసరమన్నారు ఈ కార్య క్రమంలో అధ్యాపకులు, డి జనార్దన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్చాలలో గ్యార్మి షరీఫ్ పండుగ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కులమతలకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, సునీత వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్,తాజుద్దీన్, దస్తగిరి, నిజాం సర్కార్, జహంగీర్, ఖాదర్, షరీఫ్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, గౌసుద్దీన్, దున్న భాస్కర్, సిద్ధిఖీ,ఖాజా, ఆంజాద్ అలి, నామని, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## గ్రామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించిన చిట్టి మాధవరెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల కేంద్రం నందు గామా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చైర్మన్ అయినా కే. దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ని చిట్టెం మాధవ రెడ్డి మరియు సాయి ప్రసాద్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేశారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ అయినా ఈరనాగరు అశోక్ మాట్లాడుతూ ఆహార భద్రత లో భాగంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబలు వినియోగించుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకుడు చిట్టెం మాధవ రెడ్డి మండల పరిషత్ అధికారైన సాయి ప్రసాద్ , మరియు నారాయణపేట్ జిల్లా గామా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటరు వీరనాగర అశోక్ , మండల కోఆర్డినేటర్ ఎం సురేష్. ఊసు తిమ్మయ్య, మరియు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జెట్రం లక్ష్మయ్య గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చీరాల సుధాకర్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, ఈరనాగలు శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ పోటీలలో పియు సత్తా చాటాలి - డా.చంద్రకిరన్



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు గురువారం యూనివర్సిటీ చెన్నైలో జరుగు సౌత్‌జోన్ పోటీలకు బయలుదేరిందని పి యు పి డి డాక్టర్ వై శ్రీనివాసులు గురువారం ప్రకటనలు తెలిపారు. ఈనెల 26 నుండి 29 వరకు నిర్వహించే పోటీలలో పాల్గొంటారని తెలిపారు క్రీడాకారులకు ట్రాక్‌సూట్ మరియు టీం యూనిఫామ్స్ అందజేసి క్రీడాకారులకు మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని పిజి కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డాక్టర్ వై శ్రీనివాసులు, బ్యాడ్మింటన్ కోచ్ డాక్టర్ కె వెంకట్ రెడ్డి, పిడిఆర్ శ్రీనివాస్ ,శారద, మన్నెంలు పాల్గొని క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 25న క్రాస్ కంట్రీ స్త్రీ, పురుషుల సెలక్షన్స్, మరియు క్రికెట్ స్త్రీల సెలక్షన్స్ ఉంటాయని యూనివర్సిటీ పీడి డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు.

## మైనార్లు వాహనాలు నడిపితే కఠినచర్యలు : ఎస్ ఐ రమేష్



**అచంపేట మేజర్‌న్యూస్:** అచంపేట పట్టణంలో మైనార్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే పట్టుకుంటామని హెచ్చిరించారు. పట్టణములో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వ్యాపారులు తమ వస్తావు లను రోడ్డు పై పెట్టకూడదని సూచించారు. ఉదయం 8గంటల లోపు రాత్రి 8తరువాత లోడింగ్ ఉంలోడింగ్ చేసుకోవాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై కేసులు నమోదు చేస్తామన్నారు.

## నేడు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చలో హైదరాబాద్ : జిల్లా కార్యదర్శి బాల్ రామ్



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ నేడు సిడిఎంఏ కార్యాలయం వద్ద జరుగు మహాధర్నా విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర గురువారం జరిగిన గేట్ మీటింగ్లో ఆయన కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరిని బేషరతుగా పర్మినెంట్ చేయాలని కోరారు మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య వాటర్ ఎలక్ట్రిసిటీ కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీస్ స్టాఫ్ తదితర విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా సమదోపిడికి ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు పర్మినెంట్ వర్కర్ తో సమానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్న వేతనంలో మాత్రం కాంట్రాక్టర్స్ కార్మికుడికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సోచనీయమన్నారు. తెలంగాణ ఆవిర్భవిస్తే కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతే ఉండదని చెప్పిన పాలకులు దాని గురించి మర్చిపోయారని విమర్శించారు. 25న జరిగే సి డి ఎం ఏ కార్యాలయం వద్ద జరుగు మహాధర్నాకు అత్యధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు హన్మంతు కోశాధికారి సాయిలు, నాయకులు గణేష్ గోవింద తదితరులు పాల్గొన్నారు.

## 2030లోగా కుష్టు వ్యాధిని పూర్తిస్థాయిలో నియంత్రించాలి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో లేప్రా ఇండియా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పర్యవేక్షకులు,నోడల్ పర్సన్స్ కు,డాటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా శిబిరంలో కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు,చికిత్స,ఫాలోఅప్స్ ఏవిధంగా నికుష్ట్ ఆప్ లో ఏ విధంగా ఎంట్రీ చేయాలో తెలిపి,దాని గురించి శిక్షణలో వివరించారు. ఈ సందర్భంగా ఉప జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ మాట్లాడుతూ,కుష్టు వ్యాధిగ్రస్తులను తొలి దశలోనే గుర్తించి,వారికి పూర్తి చికిత్స అందించి,ఏ ఒక్క రోగి కూడా అంగవైకల్యం బారిన పడకుండా వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు శరీరంపై స్పర్శ లేని మచ్చల కనిపిస్తే ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా వైద్య సిబ్బందినీ సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠశాల,కళాశాల విద్యార్థులకు,స్వయం సహాయ బృందాల సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి గాలి ద్వారా సోకే అంటువ్యాదని, పాపం చేయడం ద్వారా,శాపం వల్ల రాదని ప్రజలను చైతన్య పరిచాలన్నారు. కుష్టువ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే 6 నెలలు మందులు వాడితే కుష్టు వ్యాధి పూర్తిగాతగ్గుతుందని,ఈ విధంగా 2030 సంవత్సరం వరకల్లా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేప్రా ఇండియా ప్రతినిధులు నరసింహస్వామి, కామేశ్వరరావు,డిప్యూటీ పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి,ఆకుతోట మధుమోహన్, వెంకటయ్య, ఆజాద్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది,డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## భాగ్యనగరంలో ఈనెల 27న "సదర్"సంబరాలు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ప్రతిసంవత్సరం యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే 'సదర్' ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా ఈనెల 27ఆదివారం నాడు రాజ్యసభ ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 'హైదరాబాద్ ధర్నా చౌక్ కేంద్రంగా'యాదవ సదర్ సమ్మేళనం'జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, పెద్దలు, యాదవ కుల బాంధవుల హాజరుతో ఘనంగా ఉత్సవాలను నిర్వహించడానికి 'భాగ్యనగరం సర్వం సదర్‌కు సిద్ధమవుతుంది'ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నవాబుపేట్ మండల యాదవ సంఘం తరపున మండలంలోని అన్ని గ్రామాల నుండి యాదవ బంధువులు, ప్రతి ఒక్కరు, భారీఎత్తున ఈనెల 27 ఆదివారం నాడు హైదరాబాదుకు వెళ్లి మన సదర్ సంబరాలను అంబరాని అంటేలా,విజయవంతం చేయాలని. మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు వాసు యాదవ్,మండలంలోని అన్ని గ్రామాల యాదవ సోదరులకు, నిన్న గురువారం మండల కేంద్రం జరిగిన సమావేశం నుంచి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిజెపి వెంకటయ్య,లంబ వెంకటయ్య యాదవ్,మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, లోకిరేవు నరేష్ యాదవ్, చౌదూరు వేణుగోపాల్ యాదవ్,ముంత నర్సింలు యాదవ్,వెంకటరాజు యాదవ్, బంక ఆంజనేయులు యాదవ్,లక్ష్మయ్య యాదవ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,మురగని రవి యాదవ్, నరేందర్ యాదవ్, తుమ్మల గోపాల్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్ మల్లేష్ యాదవ్,శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రఫీక్ ఆదేశానుసారంగా,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తులను నిషేధించాలని అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ద్వారా అవగాహన ర్యాలీ తీసి,ప్రతిజ్ఞ చేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు,రాములు యంపిహెచ్ఈఓ, మాట్లాడుతూ పొగాకు తంబాకు గుట్కా,పాన్ పరాక్,సిగరెట్లా ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అవన్నీ మానేయాలని సూచించారు ,బాలమ్మ పిహెచ్ఎన్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు ద్వారా మహిళల్లో రొమ్ము క్యాన్సర్లు,గర్భాశయ క్యాన్సర్లు వస్తున్నాయనితెలియజేశారు,శరభలింగం హెచ్ఎ,మాట్లాడుతూ ధూమపానం తాగేవారికన్నా పక్కన ఉండి పీల్చేవారికి ఎక్కువగా ప్రమాదం పొంచి ఉందని ,బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం ఉన్నప్పటికీ కొందరు అలాగే సిగరెట్ కాలుస్తున్నారని అది మంచిది కాదని,పొగాకు ఉత్పత్తులను పండించే రైతులు,ప్రత్యామ్నాయంగావేరే లాభదాయక ౕమైనటువంటి పంటలను,పండించాలని,పొగాకు యొక్క హానికరమైన ప్రభావాలు లేని వాతావరణంలో పిల్లలను పెంచాలని సూచించారు. ముఖ్యంగా యువత సరదాగా ప్రారంభమైన సిగరెట్,బీడీకి కాల్చుట వ్యసనంగా మారి 30 వయసు వచ్చేలోపే గుండెపోటు పక్షవాతము,నరాల బలహీనత ఏర్పడి మరణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం వైద్య సిబ్బంది డాక్టర్ శ్రీజ శ్రీనివాసులు,విజయ,జయశీల,సూపర్వైజర్స్ భవాని సింగ్,శ్రీనివాసులు ఎల్డీ కంప్యూటర్,శ్రీనివాసులు శకుంతల రమాదేవి,భాగ్య, ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిరోధించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి మరియు మండల తహసిల్దార్ మరియు జిల్లా సంక్షేమ అధికారి ఇన్చార్జి డి డబ్ల్యు ఓ లక్ష్మమ్మ మరియు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు మండల విద్యాశాఖ అధికారి మరియు మండల వైద్యాధికారి, ఎంపీడీవో, మండల సూపర్వైజర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి సి పి యు టీం, యూత్ లీడర్, మరియు స్వచ్ఛంద సంస్థ నుండి ఆర్డీఎస్ వారు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాల్యవివాహాలను నిరోధించడానికి బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి మనకు ఇది ఒక చక్కని అవకాశమని మండలంలోని బాలల రక్షణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న మండల స్థాయి అధికారులు అందరూ కూడా దీనిలో భాగం కావాలని అంతేకాకుండా మండల తహసిల్దార్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిరోధించడంలో భాగంగా ముందస్తు చర్యగా బడిలో చదువుకునే పిల్లలను ఎటువంటి సమయంలో కూడా వారిని పాఠశాల నుండి దూరం చేయకుండా స్వేచ్ఛపూరితమైన వాతావరణంలో వారికి విద్యను అందించి ముందస్తు చర్యలుతీసుకోవాలని వివరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారి ఇన్చార్జి డిడబ్ల్యుఓ లక్ష్మమ్మ మాట్లాడుతూ మండలం స్థాయి బాలల పరిరక్షణ కమిటీలో భాగంగా అనాధ పిల్లలు గానీ మరియు తల్లి లేదా తండ్రి లేనటువంటి పిల్లలను వారు అనాధలుగా ఉండకుండా వారిని చదివించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని దీనికిగాను 1098 అనే హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎవరైనా అనాధ బాలలు కనపడినట్లయితే వెంటనే 1098 కు ఫోన్ చేసి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారికి వారి వివరాలు అందించి అనాధ బాలల జీవితానికి సహాయం చేయగలరని వివరించడం జరిగింది. అదేవిధంగా చదువుకు దూరమైన పిల్లలు గానీ ఆర్థికంగా శారీరకంగా బలహీనంగా ఉన్న వారిని వెంటనే గుర్తించి వారిని వారికి సంబంధించిన శాఖల అధికారులకు అనగా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా బాలల పరిరక్షణవిభాగం వారికి అప్పగించగలరని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్స్ స్కాలర్షిప్ ప్రీయంబర్స్ మెంట్ విడుదల చెయ్యాలి - పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాయికుమార్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయకుండా, విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడడం సరైంది కాదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యుజిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.పిడిఎస్ యు రాష్ట్ర కమిటీపిలుపులోభాగంగ జిల్లా కేంద్రంలో పిడి ఎస్ యు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి " కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి వివిధ డిమాండ్ల తో కూడిన విన్నతి పత్రాన్ని అదనపు కలెక్టర్ అందించారు అనంతరం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో విద్యార్థులు పిడి ఎస్ యి నాయకులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం



**నారాయణపేట జిల్లా మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 27న ఆదివారం రోజు టీయూడబ్ల్యుజే ఐజేయు జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేద్దామని జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రథమ మహాసభలకు ముఖ్య అతిథులుగా ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి డి.కె అరుణమ్మ, నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు డాక్టర్ పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, టియుడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి మధు గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు , వారి సంక్షేమం గురించి మాట్లాడడం జరుగుతుందని జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రఘు గణప, వివిధ సంస్థలకు చెందిన జిల్లా మండల పట్టణ విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా మాలల జేఏసీ చైర్మన్ గా గ్యాంగ్ హన్మంతు నియామకం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మాలల రాష్ట్ర జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య కోకన్వీనర్ కరణం కిషన్ సర్వయ్య ,ఆవుల సుధీర్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధూమర్ల నిరంజన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిమీ లక్ష్మణ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మాల జేఏసీ చైర్మన్ మండల కేంద్రానికి చెందిన గ్యాంగ్ హనుమంతుని నియమించడం జరిగింది ఈ సందర్భంగా గ్యాంగ్ అనుమంతు మాట్లాడుతూ నాపై ఉంచిన బాధ్యత మన మాల జాతికి అందుబాటులో ఉండి నా బాధ్యత పూర్తిగా వహిస్తానని అన్నారు నాకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** వర్షాకాలం లో అధిక వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగింది వేసిన పత్తి పంట పెట్టుబడులు కూడా రాని దుస్థితి నెలకొంది. దీనికి తోడు పండిన పంటను ప్రైవేటు వారికి అమ్మడంతో క్వింటల్ కు 2000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు రైతాంగం నష్టపోతున్నారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు పత్తి చేతికొచ్చి రైతాంగం అమ్మకానికి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్ సిఐటియు మండల కన్వీనర్ నారాయణ, సీపీఎం నాయకులు నర్సింహా,నయ్యూమ్, రైతు సంఘం నాయకులు మండల అశోక్ మరియు రైతులు లింగారెడ్డి,మారెప్ప, బాలరాజ్ పాల్గొన్నారు.

## సిఎన్జి మోటార్ బైక్‌ను ఆవిష్కరించిన డిఎస్పి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** బజాజ్ కంపెనీ చెందిన సిఎన్జి మోటార్ బైక్ ను మహబూబ్ నగర్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు . బజాజ్ షోరూం ఎండి ఇసాక్ మాట్లాడుతూ సీఎన్జీ వల్ల కాలుష్యం లేకుండా ఉండటంతో పాటు కిలోమీటర్ కి ఒక్క రూపాయి మాత్రమే పడుతుందని అదే పెట్రోల్ బైక్ అయితే కిలోమీటర్ కి రెండు రూపాయలు పడుతుందని తెలిపారు ఈ సీఎన్జీ బైకు కేవలం రూ: 90,000 నుండి ఒక్క లక్ష 10 వేల రూపాయలలోపు ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో బజాజ్ షోరూం మేనేజర్ వెంకట్ రెడ్డి తో పాటు మెగా సిఎన్జి ఇంచార్జ్ అవినాష్ , కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన ఎరవల్లి మండల విద్యాశాఖ కార్యాలయం ప్రారంభం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఎర్రవల్లి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని గురువారం మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాషా కొండేరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి మండల విద్యాశాఖ కార్యాలయం కొండేరులో ఉంటుందని ఎర్రవల్లి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు విద్యాశాఖ కార్యాలయంలో సేవలను సద్వినియోగపరచు కోవాలన్నారు మరియు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు రాబోయే పదవ తరగతి ఫలితాల్లో 100%ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఐఏఎస్, ఐపీఎస్, అధికారులను సన్మానించిన కమిషనర్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీలో గురువారం రోజు ట్రైని ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను మున్సిపల్ కమిషనర్ సరస్వతి చైర్మన్ మనోరమ, సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు , మున్సిపల్ కార్యాలయంలో సన్మానించారు. మొట్టమొదటిసారిగా ట్రైన్ ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు అలంపూర్ రావడంతో మున్సిపాలిటీలో ఉన్న విషయాలపై అధికారులు తెలుసుకోవడం జరిగింది. ట్రైనీ ఐఏఎస్ ,ఐపీఎస్, అధికారులు పలు సూచనలు సలహాలను సిబ్బందికి అందజేశారు. అనంతరం వారిని మునిసిపల్ సిబ్బంది కూడా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నారాయణ, ఆర్ఐ మద్దిలేటి, వార్డు ఆఫీసర్లు ఆంజనేయులు ,కృష్ణ, రామాంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఏ, లక్ష్మి , గద్వాల సాయిలీల



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ లో జరిగిన మహాసభలలో వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గద్వాల సాయిలీల, ఏ లక్ష్మి నూతనంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్న రాష్ట్ర కమిటీ నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహాసభలో తీసుకున్న భవిష్యతు కర్తవ్యాలను అమలు చేస్తూ రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, మహిళ యొక్క సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలు స్థానిక సమస్యలుపరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మూడు ముళ్ళతో రెండు మనసులను ఒకటి చేసేదే నిజమైన మాంగల్య జీవితమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కొత్తకోట సింగిల్ విండో వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు కుమార్తె శైలజ విజయ్ కుమార్ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. పంచభూతాల సాక్షిగా నూతన వివాహ వేడుకతో దాంపత్య జీవితంలోకి ప్రవేశించిన మిరు ఒకరినొకరు అర్థం చేసుకుని అనునిత్యం ప్రేమానురాగాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్ , మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న , లక్ష్మన్న గారి రవీందర్ రెడ్డి , కాజా మైనదిన్ , వసీంఖాన్ , బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బాలికలకు సమాజం గురించి అవగాహన తప్పనిసరి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని కస్తూర్బా పాఠశాల బాలికలకు సమాజం గురించి అవగాహన కార్యక్రమంపై గురువారం ఎస్ఐ రాము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న బాలికలు అపరిచిత వ్యక్తులతో స్నేహ సంబంధాలు చేయకూడదని, వ్యక్తిగత జీవితాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా షీ టీం బృందాన్ని సంప్రదించాలని సూచించారు. సమాజంలో ఆడపిల్లలు పుట్టినప్పటి నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆడపిల్లలకు చదువు అన్నిసమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు గాని తెలిసిన వ్యక్తులు ఆకతాయి చేష్టలు చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అలాగే బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పియు ఉపకులపతిని సన్మానించిన బీసీ మేధావుల సంఘం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జి ఎన్ శ్రీనివాస్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీకి బ్సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బిసి మేధావుల సంఘం అధ్యక్షులు జి పాండురంగం, ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్, ఉపాధ్యక్షులు వెంకట్ రాముడు, పురేందర్, గంగాధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్, పాల్గొన్నారు.

## మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో పొగాకు నియంత్రణ వారోత్సవాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర పరిధి రాణిపేట సబ్ సెంటర్ సెంట్ మేరీ స్కూల్ ఆవరణలో ప్రపంచ పొగాకు నియంత్రణ వారోత్సవాల భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున వారోత్సవాలు డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ పొగాకు, గుట్కాలు, పాన్ పరాకులు, జార్థ, ధూపపానము (బీడీలు సిగరెట్లు) వాడటం వలన గుండెకి సంబందించిన వ్యాధులు, క్యాన్సర్ దీర్ఘకాలిక, ఊపిరితిత్తుల వ్యాధి, మధుమేహం. క్షయవ్యాధి మొదలగు వ్యాధులు సంభవిస్తాయని పొగాకు సంబంధించిన వాటిని వాడకుండా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసాద్, సెంట్ మేరీ స్కూల్ హెచ్ఎం జోసఫ్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, సంపత్‌కుమార్, ఏఎన్ఎంలు, రాజేశ్వరి, అంజలమ్మ, ఆశ వర్కర్, రాధిక, స్కూల్ ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయినగర్‌కాలనీలో పర్యటించిన చైర్మన్



**అచంపేట మేజర్‌న్యూస్:** అచంపేట పట్టణంలోని సాయినగర్ కాలనీలో గురువారం మనిసిపల్ సిబ్బందితో కలసి చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కాలనిలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కౌనిసిలర్లు మినిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ డైరెక్టర్‌ను పరామర్శించిన రావుల



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్ అనారోగ్యానికి గురి కావడంతో గురువారం మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయన స్వగృహంలో పరామర్శించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ బి ఆర్ స్ మహిళా విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు జయంతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు చాంద్ పాషా ,మాసన్న యాదవ్, మనోజ్, క రుణాకర్ యాదవ్, టీకే కురుమన్న, ఎంకే కురుమన్న, ఆయా గ్రామాలకు చెందిన బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏపి ముఖ్యమంత్రిని కలిసిన టీడీపీ నాయకుడు



**కోస్గి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కొడంగల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ సామల వెంకట్ ప్రసాద్ గురువారం నవ్యాంధ్ర రాజధాని అమరావతి లో కలిశారు. ఈసందర్భంగా వెంకట్ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు.పార్టీ ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై చంద్రబాబు గారు సూచనలు చేసారని అన్నారు.అదే విధంగా తెలంగాణ కోటాలో నియోజక వర్గానికి ఆంధ్రప్రదేశ్ లో నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరడంతో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిచినట్లు ఆయన తెలిపారు. కొడంగల్‌లో టీడీపీ పటిష్టతకు,కార్యకర్తలను కలిసి భవిష్యత్తు కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట గ్రామానికి చెందిన కొంకల విజయ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఓనర్ విజయ్ ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామం శివారు వాగులో నుంచి అక్రమంగా ఇసుక ను తరలిస్తుండగా సమాచారం అందగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ ఎంపీటిసి , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ ఎంపీటిసి నిర్మల కుర్వ శ్రీను. గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ ఇటీవలే కోలుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇవాళ సాయంత్రం కుర్వ శ్రీను. ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించారు.. అనంతరం ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.. వారి వెంట దేవరకద్ర టిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ధన్వాడ పోలీస్‌లను అభినందించిన ఎల్ ఎస్ చవాన్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** యాన్యువల్ క్రైమ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎల్ఎస్ చౌహన్ డిఐజి జోగులాంబ జోన్ ధన్వాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించినారు. ఇట్టి నిర్వహణలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డ్స్ మరియు పరిసరాలను తనిఖీ చేసి ఎస్సై ధన్వాడ కి అప్రిషియేషన్ తెలియజేశారు. ఈ క్రమంలో కానిస్టేబుళ్లు సుదర్శన్ మరియు వినయ్, అరవింద్, రామాంజనేయులు లను కంగ్రాట్యులేషన్ తెలిపినారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. లెవెల్ -1, లెవెల్ -2 స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలోప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాల్సిందే అన్నారు. గురువారం జిల్లాలోని మద్దూరు మండలం రెనివట్ల, కోస్గి పట్టణ%శీ% కడంపల్లి శివార్లలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. లెవెల్ -1 స్థాయిలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. బఫర్ జోన్ కింద ఉంటే ఆ జోన్ కు 30 మీటర్ల దూరంలో ఉన్న ప్లాట్లను రెగ్యులర్ చేయాలని, బఫర్ జోన్ పరిధిలోనే ఉన్న ప్లాట్లను మాత్రం తిరస్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక లెవెల్ -2 స్థాయిలో ఎంపీఓలు, ఎంపీడీవోలు అన్ని నిబంధనలను అనుసరిస్తూ ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె తెలిపారు. మద్దూరు మండలం రెనివట్ల లో 407, కోస్గి సమీపంలోని కడెంపల్లి శివారులో 57 పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కార%శీ% పై ఆమె సంబంధిత అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీలైనంత తొందరగా ఆయా దరఖాస్తుల ను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్దూర్, కోస్గి తహసిల్దారులు మహేష్ గౌడ్, బక్క శ్రీనివాస్, ఎంపీడీవోలు నరసింహారెడ్డి,శ్రీధర్, ఆర్ఐ జనార్దన్, నీటిపారుదల శాఖ ఏఈ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీసీల్లో చైతన్యం తీసుకురావాలి : బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బీసీలలో చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు .మండలకేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. బిసి జాగృతి సేన మండల ప్రచారకార్యదర్శిగా బూర్గుపల్లి గ్రామ వాసి కావలి రాములు, మండలసహాయ కార్యదర్శి గా గుట్ట కాడిపల్లి గ్రామవాసి చెన్నయ్య, మున్సిపల్ టౌన్ ప్రధాన దర్శి గా మున్నూరు కాపు వెంకటేష్ లను నియమిస్తూ బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కావలి రాములు, చెన్నయ్య, మున్నూరు కాపు వెంకటేష్‌లు మాట్లాడుతు తమపై నమ్మకం ఉంచి బాధ్యత లు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, మండల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బిసి జాగృతి సేన ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాలలో బిసి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,టౌన్ ప్రెసిడెంట్ శివ రాములు, మండలకార్యదర్శి సురభి రఘు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఏఎస్ఐ మన్యం



**నర్వ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారావోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం నర్వ టౌన్ లోని అంబేద్కర్ నగర్ లో ప్రజలకు, అమరులైన పోలీసుల పై పాటల ద్వారా మాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ మన్యం మాట్లాడుతూ పోలీసులు నిరంతరం సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల వారికి మంచి భవిష్యత్తు కోసం నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ఉగ్రవాదులు, నక్సల్స్ చేతిలో వీర మరణం పొందిన పోలీసులను మనమంతా గుర్తు చేసుకోవాలని వారికి ఈ వారం రోజులు ఘనంగా నివాళులర్పించాలని తెలిపారు. రాబోయే తరానికి అమరులైన పోలీసుల త్యాగం స్ఫూర్తిగా నిలవాలని కోరారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయంగా నిలుస్తుందని వారిని నిరంతరం గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళ బృందం సభ్యులు సురేందర్ గౌడ్ శేఖర్, లింగన్న, రూక్య నాయక్, పోలీసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ యస్, కొండన్నకు కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రముకు చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ యస్, కొండన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆయన నివాస ప్రాంగణంలో కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్ చంద్ర శేఖర్ మరియు అభిమానులు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కతలప్ప ,మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్ హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జాకీర్ మాట్లాడుతూ కొండన్న గ్రామ పెద్దగా ఉప సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ గ్రామ సంతకు పూర్వ వైభవం తెచ్చిన మేటి నాయకుడు కొండన్న గారని కొనియాడారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ శేఖర్ మాట్లాడుతూ అందరి వాడు స్వర్గీయ కొండన్న మంచి తనం కలిగిన గొప్ప మనసున్న మానవతావాది కొండన్న గారని వారు ఒక మతానికి కులానికి చెందిన వారు కాదు.ఆయన అందరి వాడిగా పేరు గాంచారు.గ్రామంలోని చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కలుపుకుపోయే వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అన్ని మతాల ఉత్సవాలలో పాల్గొని మత సామ్య రష్యానికి ప్రతీకగా నిలిచిన లౌకిక వాది కొండన్న గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అప్పంపల్లి సింగిల్ మాజీ సభ్యులు జి.పిలోగు , కాంగ్రెస్ నాయకులు దామోదర్,మాలగర్ షకీల్,మద్దూరు బాలవర్ధన్ , దామోదర్ ,కమ్మరి శ్రీను ,ఎస్.అశోక్ ,సుధాకర్, పార్ల.వెంకటేష్,రాములు, కె.గుండన్న,పెంటన్న,అగస్టిన్, శ్యాంసన్, హాబీబ్,గౌస్,హరీష్,బషీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచాలలో నవంబర్ 3 నుండి 5 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు 28న సన్నాహక సమావేశం

### - అడ్డాకల్ ఎంఈఓ వి.కురుమూర్తి



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు అడ్డాకుల మండలం రాచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ -17 బాలికలు, అండర్ -19 బాలురకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని అడ్డాకల్ ఎంఈఓ వీ కురుమూర్తి తెలిపారు. గురువారం అడ్డాకల్ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పోర్ట్స్అథారిటీ అడ్వైజర్ ఏపీ. జితేందర్ రెడ్డి, దేవరకద్ర, మహబూబ్నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, యన్నం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి, విద్యాశాఖ అధికారి రవీందర్ తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు అన్ని పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఫిజికల్ డైరెక్టర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఉపాధ్యాయులచే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ కమిటీల ఏర్పాటు కు ఈ నెల 8 సోమవారం సన్నాహక సమావేశాన్ని అడ్డాకల్ మండల వనరుల కేంద్రంలో అడ్డాకల్ నందు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పిఈటి, పిడిలు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బట్టి కొట్టి చదివే చదువులకి స్వస్తి

### - విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి



**అలంపూర్ మేజర్ న్యూస్:** బట్టి కొట్టి చదివే చదువులకు ఇంకా స్వస్తి పలకాలని విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు అలంపూర్ లోని అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానం, ఆంధ్ర బ్యాంక్, రైల్వే స్టేషన్, పోలీస్ స్టేషన్ తాసిల్దార్ కార్యాలయం , వివిధ వాటిపై విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా స్కూలు యాజమాన్యం ప్రత్యక్షంగా వాటి దగ్గరకు తీసుకువెళ్లి అవగాహన కల్పించారు. ప్రతిరోజు జరిగే విషయాలు ఎలా ఉంటాయో వాటికి సంబంధించిన వివరాలను విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు అని తెలిపారు. వివిధ రకాల కూరగాయల షాప్ కెళ్ళి ప్రతిరోజు జరిగే వాటిపై అవగాహన కల్పించామన్నారు. ఇలాంటి విషయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా పరిజ్ఞానం పెంపొందించుటకు సహాయపడుతుందని కరస్పాండెంట్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి : ఎస్సై నాగరాజు



**లింగాల, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై నాగరాజు అన్నారు. లింగాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు గౌరవప్రదంగా కలిసి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. సామాజిక సేవలో యువత ముందుండాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతులను చేసినప్పుడే నేరాలు తగ్గుతాయని అన్నారు. శాంతియుత వాతావరణం నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము బాబోయ్ దుమ్ము : చోద్యం చూస్తున్న అధికారులు

### - పట్టించుకోకుండా వదిలేసిన ప్రతిపక్షం, అధికారపక్షం





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణంలోని పెద్ద వాగు బిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే,అయితే అయిజ ప్రజలకు వచ్చిన తిప్పలు అంతా ఇంతా కాదు,గత 18నెలల కింద పెద్ద వాగు బిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టి బ్రిడ్జి పనులు పూర్తి చేశారు,అయితే అప్రాచ్ రోడ్ కోసం బ్రిడ్జికి ఇరు వైపుల మట్టి తోలించి దానిపై కంకర కూడ వేసి చేతులు దులుపుకున్నారు,దీంతో పెద్ద వాహనాలు చిన్న వాహలు రాకపోకలు మొదలవడంతో వాహనాల టైర్ల కింద దుమ్ము గుళకరాళ్ళు ఎగిరి వచ్చి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిన్న చిన్న వ్యాపారల మీద షాపుల మీద ప్రజల మీద పడుతున్నాయి,ఇక దుమ్ము విషయానికి వస్తే చిరు వ్యాపారస్తులు షాపుదారులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు,దీనికి సంబంధించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు,ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అర్థం కాని అయోమయంలో ప్రజలు ఉండిపోయారు,ఈ విషయంపై ప్రతిపక్షాలు కాని అధికార పక్షం కాని మాట్లాడకపోవడం శోచనీయం,ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు నిద్ర లేచి బ్రిడ్జికి ఇరువైపులా అప్రాచ్ రోడ్డు పనులు పూర్తి చేసి దుమ్ము ధూళి లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దు





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. విద్యార్థులు తమ లక్ష్య సాధనకు విద్యార్థి దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా 7 రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. గురువారం రోజు వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్యూ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలనుయూ అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను, వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడం తో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూఈ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. అదేవిదంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీ కుటుంబాలలో గ్రామాలలో డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని,ఈ చట్ట వ్యతిరేకం గా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్ కు 24 గంటలలో సమచారం అ%శీ%దించాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి తరాల పౌరులు కావున నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాల ను తెలుసుకోవాలని అందుకు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్ నాయక్, మెకానికల్ హెచ్ ఓ డి,శ్యామ్ రావు, కళాశాల అధ్యాపకులు 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## ఆర్టీసీ కార్మిక సమస్యలను పరిష్కరించండి -ఎస్ డబ్ల్యూ యూ



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా పరిధిలో 10 ఆర్టీసీ డిపోలలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని ఎస్ డబ్ల్యూ యూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి,సంయుక్త కార్యదర్శి విజయబాబు లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి కి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వారు గురువారం విన్నతీ పత్రాన్ని ఆమె సమర్పించి మాట్లాడారు.ప్రధానంగా అన్ని డిపోల్లో అవుట్ ఆఫ్ డిసిగ్నేషన్ ఎత్తి వేయాలని,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి డాక్టర్ కు డైరెక్టింగ్ లెటర్ ఇవ్వడం లేదని,సిక్ చేసిన కాలానికి జీతం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.మహిళా కండక్టర్లకు లీవు ఇవ్వడంలేదని,పాత టిం మిషన్ లతో కండక్టర్,డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని,కొత్త మిషన్ లు సరఫరా చేపట్టాలని,గ్యారేజీలో మెకానిక్ లకు సహాయకులు ఇవ్వడంలేదనే తదితర అనేక సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కుర్మయ్య,శ్రీలత లు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ విలీన విద్య కేంద్రంని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ సురేంద్ర ప్రతాప్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని గురువారం నాడు మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సురేంద్ర ప్రతాప్ భవిత సెంటర్ విద్య విలీనం కేంద్రని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థుల యొక్క హాజీరు సెంటర్ వివరాలను. అడిగి తెలుసుకున్నారు టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ స్కూల్ చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని బోధన ఎలా జరుగుతుందని విద్యార్థులను అడిగి.తెలుసుకున్నారు.పాఠశాలలో చదువుకున్న టువంటి వారిని ఉపాధ్యాయులు చెప్పిన పాటలను చక్కగా విని భావి పౌరులుగా పై చదువులకు ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు విద్యాధికారి బలరాం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తుంది

### : జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం పాఠకులకు అందుబాటులో గ్రంథాలయాలను నిర్మించి గ్రంథాలయల సంస్థల అభివృద్ధికి కృషి చేస్తుందనిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పరిశీలించారు. గ్రంథాలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ సెక్రెటరీ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక పరీక్షలు ఉన్నందున సీఎం కప్ ఆట పోటీలు వాయిదా

### - ఈనెల 26 నుండి జరగాల్సి ఉండగా 29 నుంచి మొదలవ్వనున్న ఆట పోటీలు

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా పట్టణ పరిధిలో మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ ఆట పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరగాల్సి ఉండగా త్రైమాసిక పరీక్షలు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు అసౌకర్యంగా ఉంటుందని తాతగారు ఎంపీడీవో మరియు ఎంఈఓ లు అట్టి ఆట పోటీలను 29 నుంచి 30వ తారీకు వరకు రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఆట పోటీలు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల పాఠశాలల యాజమాన్యం వారు తమ విద్యార్థుల యొక్క టీములను ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు తమ తమ పాఠశాలల తరపున 26వ తారీకు ఉదయం 11 గంటల లోపు క్రీడాకారుల లిస్టు కార్యాలయంలో అందజేయాలని మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలకు అధికారులు తెలిపారు.

## ఈ నెల 26న మద్దూరుకు ముఖ్యమంత్రి రాకతో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సిక్త పట్నాయక్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ తనయుడు కల్లపు సతీష్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో నిడ్జింత వెళ్ళే మార్గంలో అయ్యప్ప గుడి దగ్గరలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు ఆర్ అండ్ బి, పోలీసు, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్ల గురించి ఆడిగారు. వాహనాల పార్కింగ్, రూట్ మ్యాప్, రోడ్ క్లియరెన్స్, ఫైర్, అంబులెన్స్ తదితర ఏర్పాట్ల పై అధికారులకు కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో హెలిప్యాడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ల నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బ బాలికల పాఠశాల సందర్శించిన సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో ఉన్న కస్తూర్బ బాలికల పాఠశాల ను గురువారం ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ సందర్శించారు,పాఠశాల లో వసతుల గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.తరువాత పాఠశాల లో వంట గది పరిశీలించి అక్కడ ఉన్న వంట సామాగ్రి, ఆహార ధన్యలు పరిశీలించి, వారికి అధించేటాటువంటి ఆహారంలో ఎలాంటి తప్పులుగాని , నాసిరకం పదర్థాలు ఉపయోగించడం గాని జరగకుండా చూడాలని పాఠశాల ఎస్ ఓ కు చెప్పారు. అనంతరం మధ్యాహ్నం అక్కడే విద్యార్థినిలతో పాటు భోజనం చేశారు.పాఠశాల లో విద్యార్థినిలకు ఇంకా ఎటువంటి సహాయం కావాలన్న,మౌలిక వసతులు ఏమైనా కావాలంటే అందించేదుకు సహకరిస్తానని చెప్పారు.

## 29న బాస్కెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఈనెల 29న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 17 అండర్ 14 బాలబాలికలకు బాస్కెట్బాల్ సెలక్షన్స్ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్నగర్లో నిర్వహిస్తామని గురువారం మహబూబ్నగర్ జిల్లా ఎస్జీ ఎఫ్ సెక్రటరీ శారదబాయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పాఠశాల యొక్క బోనఫైడ్ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. వివరాలకు ఖలీల్ ఫోన్ నెంబర్ 9885345211 కు సంప్రదించాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వైఖరి మార్చుకోకపోతే ధీటుగా బదులిస్తాం

### - గత 18 ఏళ్లలో... తాజాగా 9 నెలల అభివృద్ధిపై మీడియా సాక్షిగా చర్చకు సిద్ధం - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తాజాగా జరిగిన నిరసన కార్యక్రమంలో వాడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రశ్నించారు. గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టే క్రమంలో నిరసన చేయడాన్ని ఎవరూ తప్పు పట్టరని.. అయితే ఒక ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి పై పరస్పర విమర్శలు చేసుకుంటే వారి స్థాయికి సరిపోతుందని.. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే.. వాడు అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కౌంటర్ ఇవ్వరాదని అనుకున్నానని.. అయితే నియోజవర్గ ప్రజల మనోభావాలను కించపరుచుకున్నట్లు అవుతుందని.. కౌంటర్ ఇవ్వాల్సి వస్తుందన్నారు. గత 18 ఏళ్లుగా ఇదే వైఖరితో ఉన్నారని, ప్రజలూ భరించారని , ఇప్పటికీ వైఖరి మార్చుకోకపోతే నియోజకవర్గానికి చాలా నష్టం కలుగుతుందన్నారు. గత 18 ఏళ్లుగా ప్రశ్నించే తత్వం లేకనే మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుబడిపోయిందని.. ఇప్పటికీ మక్తల్ రాష్ట్ర స్థాయిలో ఎక్కడ ఉందో ప్రశ్నించుకోవాలని, ఇప్పటికైనా ప్రశ్నించే తత్వం వచ్చినందుకు సంతోషమని అన్నారు. తాను అసెంబ్లీలో సైతం కేటీఆర్, హరీష్ రావు లను ఉద్దేశించి అసెంబ్లీ భాషలోనే సద్విమర్శలు చేశానని.. ఇప్పటికీ మాజీ ఎమ్మెల్యే కనిపిస్తే రామన్న నమస్కారమని అంటానని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఇకనుంచి మీరు ఏ విధంగా మాట్లాడతారో.. తాము అదే స్థాయిలో తిప్పికొడతామని హెచ్చరించారు. అభివృద్ధి కోసం ఎక్కడికైనా వస్తానని, కలిసి పని చేసేందుకు సైతం సిద్ధమని అన్నారు. డిగ్రీ కాలేజీ తాను తెచ్చానని అంటున్నారని.. అయితే ఆయన హయాంలో తరగతులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కోర్టు సైతం ఇప్పటికీ ఎందుకు ప్రారంభం కాలేదో మాజీ ఎమ్మెల్యే చెప్పాలని సూటిగా అడిగారు. గత 18 ఏళ్లలో మీ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో, తాజాగా మా తొమ్మిది నెలల కాలంలో ఏం అభివృద్ధి పనులు చేసామో మీడియా సాక్షిగా చర్చకు సిద్ధమని, ఎక్కడికి రమ్మన్నా వచ్చేందుకు తాను రెడీ అని అన్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే ఓ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులను ఇస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అపవాదు చేశారని... అయితే టీఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో లిఫ్టులకు కరెంటు బిల్లులు రావడం అనేది ఒక ప్రక్రియ అని.. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సైతం గత పది ఏళ్లలో 13 సార్లు లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులు వచ్చాయని, అయితే రైతులు ఎప్పుడూ లిఫ్ట్ కరెంటు బిల్లులు చెల్లించరని.. తాజాగా సైతం రైతులు ఎవరు కరెంటు బిల్లులు చెల్లించరని అన్నారు. చిన్న విషయాన్ని పట్టుకొని భూతద్దంలో చూపుతూ.. రైతులను అయోమయంలో గురి చేస్తున్నారని.. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. పసుపుల వద్ద ఓ ఎంపీ ఇచ్చిన కోటి రూపాయల నిధులను గత మూడున్నర ఏళ్లుగా తొక్కి పెట్టారని.. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్వయంగా ఎంపీ ని కలిసి కోటి నిధులతో పాటు అదనంగా నిధులు ఇవ్వాలని కోరి, ఆ పనులను ప్రారంభించుకున్న సంగతి గుర్తు చేశారు . తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సైతం గొల్లపల్లి శివారులో 126 సర్వే నంబర్లు 20 ఎకరాలను గుర్తించి కలెక్టర్ సమక్షంలో భూమిని కేటాయించామని అన్నారు. 150 పడకల ఆసుపత్రి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. కృష్ణ మండల కేంద్రానికి పీహెచ్ సీ భవనం కేటాయించి మూడేళ్లయినా పనులు ప్రారంభించలేదని.. తాము ఇటీవలే ఆ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. తనకు ఇటీవలే డాక్టరేట్ వచ్చిన సంగతి గుర్తుచేస్తూ.. గత 30 ఏళ్లుగా చేసిన సేవలను గుర్తించి 75 మందిని ఎంపిక చేసి.. అందులోంచి తనకు డాక్టరేట్ ఇచ్చారని.. దానిని సైతం రాద్ధాంతం చేసేందుకు ప్రయత్నించారన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేస్తానని, ఎమ్మెల్యే పదవి ప్రజలు ఇచ్చిన భిక్ష అని, వారికి సేవ చేసేందుకే తాను ఉన్నానని, ప్రజల అవసరాల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్ ,శివరాం రెడ్డి ,అశోక్ గౌడ్ ,శంకర్ లింగం ,సుదర్శన్ గౌడ్, నరసింహారెడ్డి , పల్లె సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,/షాదిముబారక్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే



**దరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ధరూర్ మండల సంబంధించిన వివిధ గ్రామాలకు కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ధరూర్ మండలంలోని వివిధ గ్రామాల చెందిన 139మందికి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి / షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా చెక్కులను అందజేయడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ధరూర్ మండలంలోని పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత్,మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఓబులోనిపల్లి మాజీ సర్పంచ్ నాగన్న, మల్లన్న, వెంకటన్న,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తా : ఉప్పల వెంకటేష్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను గురువారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కొట్ర గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని ఉప్పల వెంకటేష్ ను గౌడ సంఘ నాయకులు కోరారు. పెండింగ్ లో ఉన్న ఆలయం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ వారికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అల్లాజీ గౌడ్. మల్లయ్య గౌడ్. జంగయ్య గౌడ్, శీను గౌడ్ తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456